# అనుభవం...



## మా తొమ్మిదేళ్ళ రహస్య సాంటా



ఈ క్రిస్టమస్‌కి మా 'రహస్య సాంటా' ఒక తొమ్మిదేళ్ళ బాబు – భరద్వాజ్ కొప్పిశెట్టి. ఆ బాబు మాకందరికీ ఎంతో చక్కగా నిజమైన పండగ 'ఇవ్వడం మరియు పంచుకోవడంలోని ఆనందం'లో ఉన్నదని నేర్పించాడు. అతను అప్పర్ కిండర్‌గార్డెన్‌లో ఉన్నప్పుడు చూపు చెదరడం, బోర్డునుంచి నోట్సు కాపీ చేసుకోవడంలో సమస్యలగురించి ఫిర్యాదు చేసాడు. ఎల్విపిఇఐకి పరీక్షకొరకు తీసుకువచ్చినప్పుడు బాబుకి కళ్ళద్దాలు పెట్టుకోవాలని సూచించారు. చూపు సమస్య తీరడంతో, భరద్వాజ్ మళ్ళీ సంతోషంగా, ధైర్యంగా ఉన్నాడు. అంత చిన్న వయసులోకూడా, ఇటువంటి సమస్యలుండి సరైన సమయంలో చికిత్స పొందలేని పిల్లలగురించి తరచుగా ఆలోచించేవాడు. అందుకని, ఇటీవల అతని తల్లిదండ్రులు అతని పుట్టినరోజు ఎలాగ జరపాలని అడిగితే, వెంటనే "నాకు పార్టీ ఏదీ వద్దు. దానికి బదులు, ఒక గ్రామంలో పాఠశాల కంటిపరీక్షా కార్యక్రమంకోసం దయచేసి ఎల్విపిఇఐకి విరాళంగా డబ్బు ఇవ్వండి" అని జవాబు ఇచ్చాడు. భరద్వాజ్ సహృదయత ఎంతో మెచ్చుకోదగ్గది. ఆ బాబు ఎక్కడికి వెళ్ళినా ఇలాగే సంతోషం, ఉత్సాహాలను పంచడం కొనసాగిస్తాడని ఆశిస్తున్నాము

## ఆమె చిరునవ్వే చెప్తున్నది



పశ్చిమ ఒడిషా సుందర్గర్ జిల్లాలోని ఒక చిన్న గ్రామానికి చెందిన ఇరవై ఐదేళ్ళ బినోదిని ఎక్కా రెండు కళ్ళల్లో రెండేళ్ళ క్రితం చూపు పోయింది. ఒక సంవత్సరంకు పైగా ఆ స్థితిలో ఉన్న ఆమె మొదటిసారి ఒడిషాలోని ఎల్విపిఇఐ రాజ్‌గంగ్పూర్ ద్వితీయశ్రేణి కేంద్రానికి వచ్చింది. బినోదిని రెండు కళ్ళల్లో కంటి సంబంధిత క్షయ ఉన్నదని నిర్ధారణ జరిగింది. ఆరునెలలపాటు క్షయకు చికిత్స, కార్టికోస్టెరాయిడ్లు (కంటి ఇన్‌ఫ్లమేషన్ తగ్గించడానికి) మరియు కుడికంటికి శుక్ల శస్త్రచికిత్సల తరువాత, ఆమె ఇప్పుడు వేరే వ్యక్తిగా ఉన్నది. ఆమె చూపు గణనీయంగా మెరుగైంది. ప్రతిసారీ భుబనేశ్వర్‌లోని తృతీయశ్రేణి కేంద్రానికి ప్రయాణం చెయ్యడానికి ఆమెకు వనరులు లేనందున, ఆమె కంటి సంరక్షణలో అధికభాగం రాజ్‌గంగ్పూర్ కేంద్రంలోనే ఇవ్వబడింది. ఒక ఫాలో-అప్ కోసం ఇటీవల బినోదిని రాజ్‌గంగ్పూర్ కేంద్రాన్ని సందర్శించినప్పుడు డా సౌమ్యవ బసు ఆమె కంటిపరీక్ష చేసారు. "మొదటి సందర్శనలో కోల్పోయినట్లు అయోమయంగా ఉన్న ఆమె ఇప్పుడు అంత ధైర్యంగా, ఆనందంగా ఉండటమనే ఈ మార్పుని ఆమెలో చూడటం మాకు ఒక వినయపూర్వకమైన అనుభవం" అంటూ డా బసు ముగించారు.

మాకు మద్దతునివ్వండి




మీ విరాళం ప్రతి 100లో 95 పేదలకు సేవలనందించడానికి నేరుగా ఉపయోగించబడుతుంది.